REGD. NO. M. 3152

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

10-4-53 శుక్రవారం

| సంపుటి | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక |
|---|---|---|
| 25 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | 15 |


## గూడూరు సీటుకు సంజీవరెడ్డి?

గూడూరు శాసనసభ్యుడు పెల్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు రాజీనామా పెట్టి, ఆ స్థానంలో ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారిని శాసనసభ్యుడుగా నిలబెడతారని ఒక కింవదంతి ఇప్పుడిప్పుడే బైలుదేరింది. దీని మంచి చెడ్డలు — నిజానిజాలు మున్ముందుగాని తెలియవు.

# కాంగ్రెస్‌తో సహకారానికి ప్రకాశంపార్టీ షరతు?

## ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వార్తలు-విశేషాలు

● ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్మాణానికి పదికోట్ల రూపాయలు అవసరంకాగా, రాష్ట్ర ప్రారంభదశలో అయిదుకోట్ల వరకేంగా మా కేంద్రప్రభుత్వం మంజూరుచేసిందని సంజీవరెడ్డిగారు విజయవాడలో చెప్పారు.

● ఆంధ్రరాష్ట్ర అవతరణ అక్టోబరు దాకా ఎందుకు, ప్రతిపక్షం సహకరిస్తే జూలైనాటికే జరుగవచ్చు, తేదీమార్పు పెద్దపనిగాదు అని శ్రీ రాజగోపాలాచారిగారు శాసనసభలో అన్నారు.

● అనంతపురం కాంగ్రెసు నాయకుడు కల్లూరు సుబ్బారావుగారు విజయవాడలోని ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర విజయదశమినాటికి ఏర్పడాలని, రాజధాని విజయవాడగా వుండాలని వెలిబుచ్చారు.

● ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయములో సమగ్ర పరిశీలన జరిపిన న్యాయమూర్తి వాంఛూ ఒక సభలో మాట్లాడుతూ, ఆంధ్రుల రాష్ట్రవాంఛకు ఆర్థిక కారణాలున్నాయని, కేవలం మద్రాసు ప్రభుత్వంవల్ల అన్యాయం జరుగుతున్నదనే అభిప్రాయంకూడా వారిలో వుందని అన్నారు.

● బళ్ళారి తాలూకా తెలుగువారిదని, అది తెలుగుప్రాంతమని, అందువల్ల దానిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిందిగా బళ్లారి జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

● ఆంధ్రరాజధాని రాయలసీమలో నెలకొల్పాలని, మొన్న 6 తేదీ మద్రాసులో శ్రీ వేమారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన 20 మంది రాయలసీమ శాసనసభ్యుల సమావేశములో తీర్మానించబడింది.

● 5 తేదీ బళ్లారిలో జరిగిన బ్రహ్మాండమైన సభలో వుపన్యసిస్తూ మాజీమంత్రి పాలవాయి సీతారామరెడ్డిగారు, ఆర్థికాభివృద్ధిదృష్ట్యా, పరిపాలనా సౌలభ్యందృష్ట్యా రాయలసీమతోపాటు బళ్లారిజిల్లా ఆంధ్రరాష్ట్రంలో చేరడం అవసరమని, అది ఆంధ్రరాష్ట్రంలో వుంటే శ్రీ బాగ్ ఒడంబడిక ననుసరించి, రాజధాని బళ్లారి రాగలదని, దానికితగిన వసతులు బళ్లారిలో వున్నాయని ఆశను వెలిబుచ్చారు.

నిన్న జరిగిన ఆంధ్రశాసనసభ్యుల సమావేశంలో ప్రజాసోషలిస్టుపార్టీ ప్రకాశంపంతులు, లోక్‌పార్టీ లచ్చన్న తిమ్మారెడ్డి, ప్రజాపార్టీ ఆదినారాయణరెడ్డి ప్రభృతులుగూడా హాజరయ్యారు.

లోక్‌పార్టీవారు ఎటూ కాంగ్రెస్‌లో సహకార సభ్యులుగా చేరిపోయారు. చేరకుండా మిగిలింది ప్రజా సోషలిస్టుపార్టీ, కె. యం. పి. వారు. సంజీవరెడ్డిగారు చెప్పడంలో లచ్చన్నగాని, ప్రకాశంగారుగాని వారిపార్టీల ప్రతినిధులుగా పాల్గొన్నారన్నారు. కాని ప్రజాసోషలిస్టునాయకుడు కొందరు వ్యక్తిగతంగా పాల్గొన్నారు గాని పార్టీతరఫునగాదని స్పష్టం చేశాడు. కాంగ్రెస్‌తో తమపార్టీ 'షరతు'తో మాత్రం చేరగలదని అతను అన్నాడు. జయప్రకాష్‌నారాయణ్ సూచించిన కార్యక్రమానికి దరిదాపుగా తమ కార్యక్రమం వుంటుందని, దాన్ని ఆమోదిస్తేనే కాంగ్రెస్‌తో సహకరించే ప్రశ్న వుదయిస్తుందనికూడా అతనన్నాడు.

కాని ఆంధ్రరాష్ట్రవిషయంలో అనుసరించదగు విధానాన్ని నిర్ణయించుటకే అధికారం ప్రకాశం పంతులుగారికి యివ్వబడివుంది. అందువల్ల ఒకటి రెండురోజులలో ఆలస్యమైనా కాంగ్రెస్‌లో సహకారసభ్యులుగా చేరగలరని మనమూహించవచ్చు.

పోతే వై. ఆదినారాయణరెడ్డి, ప్రగడ కోటయ్య ప్రభృతులతోవున్న ప్రజాపార్టీ, స్వతంత్రులుకూడా కాంగ్రెస్‌తో సహకరించగలరు. వీరందరూ సహకరించినప్పుడు కాంగ్రెస్‌బలం దాదాపు 90 కి వచ్చి సుస్థిరప్రభుత్వం ఏర్పాటుచేయుటకు అవకాశముంటుంది.

★

శాసనసభ్యుల సమావేశము, రాజధాని, హైకోర్టువగైరా విషయాలలో ఒక నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర విభజన వ్యవహారాలకు సంబంధించి ఆంధ్రలోని ప్రజాస్వామ్య పక్షాల ప్రతినిధులతో కమిటీ వేయాలని నెహ్రూను కోరుతూ తీర్మానించబడింది. మద్రాసు ప్రభుత్వం నియమించే కమిటీపట్ల అవిశ్వాసం ప్రకటించబడింది.

★

రాజధాని నిర్ణయంలో కాంగ్రెసు శాసనసభ్యులకు స్వేచ్ఛ యిస్తారో, లేక ఆదేశిస్తారో గాని వారిలో ఏకాభిప్రాయంలేదు. ఒక్క సంజీవరెడ్డిగారిని తీసుకుంటేనే, ఒకసారి శ్రీబాగ్ ఒడంబడికను గౌరవించాలంటారు, మరోసారి రాజధాని అందరికి అందుబాటులో వుండాలంటారు. ప్రజలు వారి అభిప్రాయం ఏమని లెక్కచేసుకోవాలో తెలియదు! కాని సంజీవరెడ్డిగారికి అంతరంగికుడని చెప్పదగిన కల్లూరు సుబ్బారావుగారు విజయవాడ కావా

● మిగత 8 వ పేజీలో

## పోటీలేకుండా ప్రకాశం పంతులుగారి ఎన్నిక

విశాఖజిల్లా శృంగవరపుకోట నియోజకవర్గ వుపఎన్నికకు నామినేషన్ దాఖల్ చేసిన ప్రకాశం పంతులుగారు పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది. ఏకగ్రీవంగా ఆంధ్ర శాసనసభకు ఎన్నుకోబడ్డ పంతులుగారికి మా అభినందనలు.

విజయనగరం రాజా, మరిద్దరు గూడా పోటీలేకుండా ఎన్నికయ్యారు.

# కేంద్రంనుండి కావలసిన సొమ్ము తెచ్చుకునే అవకాశముండగా మద్రాసుకై ప్రాధేయపడడ మెందుకు?

### — నెల్లూరులో శ్రీ నాగిరెడ్డి

5 తేదీ కాలేజి మైదానంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన, కనిగిరి శాసనసభ్యుడు గుజ్జుల యల్లమందారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో మద్రాసు శాసనసభ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు వుపన్యసించారు. వారి వుపన్యాసం చాలవరకు ఆంధ్రరాష్ట్రాన్నిగూర్చే వుండినది.

తొలుత నాగిరెడ్డిగారు కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల విధానాలను విమర్శించారు. నేటి క్లిష్టపరిస్థితిదాటుటకు కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నట్టు స్వాతంత్ర్య సమరకాలంలో కాంగ్రెసు నాయకులు తయారుచేసిన ఆర్థిక ప్రణాళికలను అమలుపరిస్తే చాలునని చెప్పారు.

### కర్నూలులో హైకోర్టు

కొత్త ఆంధ్రరాష్ట్రము, రాయలసీమ విషయములు ప్రస్తావిస్తూ, రాయలసీమవాసులు క్షామ విముక్తి పొందుటకు ఇర్రిగేషన్ సౌకర్యాలు కావాలని కోరతారేగాని, ముఖ్యపట్టణము, హైకోర్టు పెట్టాలని పట్టుపట్టబోరని సెలవిచ్చారు. శ్రీ బాగ్ ఒడంబడికను అమలుజరపవలసిందేనంటూ, రాయలసీమ, కోస్తాజిల్లాల మధ్య భేదభావాన్ని నిరసించారు. హైకోర్టు అనంతపురంలోగాని, తిరుపతిలోగాని పెట్టేటంటే కర్నూలులో నెలకొల్పడం బాగుంటుందన్నారు.

### మద్యనిషేధం రద్దు

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దుపరచి, ఆ ధనంతో రాయలసీమలో యిర్రిగేషన్ సౌకర్యాలు పెంపొందించాలని సూచించారు. మన ధాన్యాన్ని యితర రాష్ట్రాలకుపంపి కోటి రూపాయలు సంపాయించవచ్చునన్నారు. తిరుపతి దేవస్థాననిధితో ఒక విశ్వవిద్యాలయం నెలకొల్పవచ్చునని అభిప్రాయం వెలిబుచ్చారు.

### రాజధాని విజయవాడ

మద్రాసు పోవడం తనకూ కష్టమేనంటూ, కాని మొదటినుండి మద్రాసు ఆంధ్రలో చేర్చబడదని చెప్తునందువల్లను, ఏ రాజకీయపార్టీ మద్రాసు కావాలని పట్టుబట్టనందువల్ల, యిప్పుడు దానికొరకు తగాదాపడడం వుచితం కాదన్నారు. మద్రాసు రానప్పుడు, పరాయివారి పాలనక్రింద మనరాజధాని వుంచుకుంటామనడం పరువుతక్కువ విషయమన్నారు. అందువల్ల ఆంధ్రరాజధాని రాష్ట్ర నడిబొడ్డులోవున్న విజయవాడలో వుండవలెనన్నారు.

● మిగత 8 వ పేజీలో

మూలవ్యాధి,
భగందరాలు,
లూటీలు.

ఆపరేషనులేని అద్భుత చికిత్స

★ ★ ★

నేను బొంబాయినుండి
మొన్ననే వచ్చాను.

కరంవారివీధి నెల్లూరు } ధనంజయనాయుడు, మూలవ్యాధి స్పెషలిస్టు

న బరుసూలు దొరకును

పుదుకోట టెక్స్టయిల్సు లిమిటెడ్
(ఫ్యాక్టరి - సముద్రం,
తిరుచిజిల్లా) వారు

నెల్లూరులో

236 చాకలివీధియందు
తమ నూలును అమ్ముటకు 1-4-1953
తేదిన డిపోను ప్రారంభించారు.
20, 30 నంబరు నూలు
అమ్మబడుచున్నది.



పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)
(Trade Mark No 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తి చేస్తుంది
దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.

బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారులు) నెల్లూరు.



జమీన్దారీ రద్దుచట్టం
(శిస్తుతగ్గుదల చట్టంతో కలిపి)
హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకట
సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి.
వెల: రు 1-0-0. పోస్టేజి వేరు.
జమీన్ రైతు - నెల్లూరు.


### In the Court of District Munsif of CHITOOR

O. S. No. 353 of 1951.

D. Varadappa & others —Plaintiffs
Unnamali Ammal —Defendant.

వాదులు పై దావాను అందరి తరఫున దాఖలుచేయుటకు ఒక పిటీషన్ దాఖలుచేసియున్నారు. ఎవరికైన యేమైన ఆక్షేపణలు వున్నయెడల 28-4-1953 తేదిన ఆక్షేపణ తెలియచేసికొనవచ్చును.

—వి. కె. వరదాచార్యులు - అడ్వకేటు.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 67 of 1944. E. P. 347 of 1952

పమిడిపాటి చెలపతిరావు —వాది.
పమిడిపాటి లక్ష్మీనరసింహాంజనేయశర్మ
—ప్రతివాదులు.

నెల్లూరుడిస్ట్రిక్టుజిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరుటవున్ 17-వ వార్డులో యీ నెంబరులోని ఫైనల్ డిక్రికి సంబంధించిన ప్లాను ప్రకారం ప్రతివాదులకు రావలసిన న 163/A రు xల యిండ్లు - ఖాళీస్థలముకు హద్దులు:- [తూ] సూరంవారిదొడ్డి, యిల్లుకట్టె రాలు [ద] సందువీధి [ప] వాదులతాలూకు యిండ్లు, ఖాళీస్థలము [ఉ] పోలవరపువారి సందు, [illegible] 20-4-1953 [illegible]

కోర్టువారు నిర్ణయించిన వెంట్రుకము రు 2000-0-0 లు.

—పమిడిపాటి చెలపతిరావు,
వాది.


సిద్ధమకరధ్వజం

శీఘ్రస్ఖలనం ఆపి, శక్తి, వీర్యము, గుండెకు పోగొట్టి మంచి ధాతుపుష్టి బలం కల్గించుటకు 10 రోజులు మందు ఖరీదు రు 11-4-0—డాక్టర్ రత్నంసన్సు మెడికల్ హాల్ - ముషీరాబాద్ బిల్డింగ్స్, హైదరాబాద్.

కావలసినవారు సైకిం ముందుగా పంపవలెను



కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సాలయపుణుల
[illegible]

రెడ్డి & కో., [రిజిస్టర్డు.]

H.O గోపాలపురం-(తూర్పుగోదావరిజిల్లా)
(వయా—[illegible])

బ్రాంచి :- కాపువీధి—నెల్లూరు


### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. A. 495 of 1952. O. S. 21 of 1948

(3) కన్నా వెంకటేశ్వరరావు, సాకిన్ - వరంగల్లు (4) ఆ కిష్ణారావు, సాకిన్ - [illegible], గొడుగుపేట (7) ఆ మహాలక్ష్మమ్మ, సాకిన్, ఆటపాక, కైకలూరుతాలూకా —వాదులు.

(1) ఆళివారి బందరరాజాలువారయిన [illegible] ... —ప్రతివాదులు.

యీ నెంబరు వారంటు అమలులోకి 3, 4, 7 వాదులకు పేరుకు నోటీసులు, వారసునోటీసులు జారీకానందున పేపరులోకి ప్రచురణచేయవలసినదిగా కోర్టు వారు వుత్తర్వు చేసియున్నారు. ఇందుకు మీకుగల ఆక్షేపణలను 15-4-1953 తేది పగలు 11 గం॥కు పై కోర్టువారి యెదుట తెలుపుకొనవలెను.

—డి సుబ్రహ్మణ్యం,
(డిక్రీహోల్డరు) ప్రతివాదిఅడ్వకేట్.

### యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O. S. 64 of 1952. E. P. 40 of 1953

పేదపురెడ్డి ముసలయ్య ... —వాది.
తంటపురెడ్డి కొండయ్య —ప్రతివాది.

యీ నెంబరులో జప్తుకాబడిన స్థిరాస్తులు విక్రయ ప్రకటన షరతులు నిర్ణయించుటకుగాను 16-4-1953 తేదికి వాయిదా వేయబడినదిగాన సదరు ప్రతివాదికిగల ఆక్షేపణలు సదరు తేదిన పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట తెలుపుకోవలెను.

—జి సోమసుందరం, వాదిఅడ్వకేటు

### విజయవాడ సబుకోర్టులో

S. C. 4 of 1953.

పంజా మల్లయ్యగారు ... —వాది.
బొంబాయి సిల్కు హౌసు ప్రొప్రయిటర్
[illegible] ... —ప్రతివాది

యీ నెంబరువాది యీ ప్రతివాదిమీద దావా చేయగా 15-6-1953 తేదికి నోటీసు నిమిత్తం వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా రోజు పగలు 10 గంటలకు పైన తెలిపిన కోర్టు వారియెదుట హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెల్పుకోవలెను. లేనిచో ప్రతివాదిని ఎక్సపార్టీచేసి ప్రతివాది కోకుమంతో తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

—ఎ. వి. వి రామబ్రహ్మం,
వాది అడ్వకేటు

# ఇనాం రైతులపట్ల నిరాదరం

( 2 వ పేజీ తరువ)

[illegible]

అంధ్రరాష్ట్రం [illegible]

[illegible]

### వాణిజ్యవార్తలు

(12 వ పేజీ తరువ)

[illegible] నియమింపబడ్డాడు. [illegible]

+ + +

కేంద్రవాణిజ్యశాఖ కార్యదర్శిగావుండిన ఎస్. వి. వెంకటాచలం (ఐ. సి. ఎస్) లంచాలు [illegible] ఆరోపింపబడి, 26 తేదినుండి విచారణ జరుగుతున్నది.

+ + +

[illegible] 'ప్లేన్' [illegible]

+ + +

[illegible] 31 తేది పార్లమెంటులో ప్రకటించబడింది [illegible] 50000, ఇతరత్రా 75000 [illegible] వివరాలు తర్వాత.



కస్తూరి శివరావు
పాడిన ఆరుపాటలు ప్రేక్షకులకు చాలలేదు. మూడు చిటీలలో కోరిన 30 పాటలు పాడివుంటే కొంత సంతృప్తి!



మాధవపెద్ది సత్యం
'మేమంతా తెలుగుపటాలం, ఏమైనా సహించజాలం...' అని జాగృతి కల్గించారు తెలుగువారికి!



పి. నాగేశ్వరరావు
నాగేశ్వరరావుగారి కమ్మనికంఠం ఆటపెర్ల ఏర్‌లో ఎంతరాణించింది! పాటలసెలక్షన్ కొంత బాగుండవలసింది.

# ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన మొదటికార్యం!

—హాస్యనటనాధురీణ కస్తూరి శివరావుగారి అభిప్రాయం

హాస్యనటనాధురీణ శ్రీ కస్తూరి శివరావు, 5 తేది కస్తూరిబా పారిశ్రామిక విద్యాలయ సహాయార్థం జరిగిన 'పాతాళ' ప్రదర్శనంలో పాల్గొనుటకు వచ్చిన సందర్భంలో, 6 తేది వుదయం జమీన్ రైతు కార్యాలయానికి విచ్చేశారు.

మాటల సందర్భంలో ఆంధ్ర రాష్ట్ర ప్రసక్తి వచ్చింది. వెంటనే శివరావు యిలా అన్నాడు. "ఆంధ్రరాష్ట్రం అవతరించిన వెంటనే ప్రభుత్వం చేయవలసినపని, పోలీసు కానిస్టేబుళ్ళకు వంద రూపాయల జీతమిచ్చి చట్టాలను పటుతరంగా అమలుజరపాలి" ఇది శివరావు ఆకాంక్ష! మీరు యిలా అంటున్నారు, యీ ప్రకటన చూడగానే, కమ్యూనిస్టులు మిమ్ము దుయ్యబడతారనుకుంటా!" అని ఒకరనగానే - "ఎవరు ఏమి విమర్శించినా, చట్టం కఠినంగా అమలుజరిపితీరవలసిందే. దానికి పోలీసు కానిస్టేబుళ్ళకు మంచి జీతమివ్వాలి. మంత్రులు అధికారంలో వుండవచ్చుగాని, అసలు దేశాన్ని కాపాడేది పోలీసులే!" అని అన్నాడు శివరావు.

ఆంధ్రరాష్ట్రంలోని తెలుగువాళ్ళు, మద్రాసులోని ఆంధ్రులకంటె సుఖంగా వుండగలరని శివరావు అభిప్రాయం. "ఆంధ్రరాష్ట్రం ఎవరికోసం రాబోతుంది? ప్రకాశం పంతులు, ఆచార్య రంగాలాంటివారికి తప్ప మనలాంటి వారికేముంది?" అంటాడు శివరావు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత, రాజగోపాలాచారిగారు మద్రాసు ఆంధ్రులకు తమిళులకన్నా ఎక్కువ సౌకర్యాలు కలుగజేయగలడని శివరావు ఆశ! ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు సినిమా సంస్థలు ఆంధ్రదేశానికి తరలి వస్తాయా అని ప్రశ్నించగా "ఎందుకు రావాలి? తెలుగు సినిమా పరిశ్రమకుగాని, నటీనటులకుగాని ఆంధ్రదేశంలోకంటే, మద్రాసులో వుంటేనే ఎన్నో లాభాలున్నాయి, మంచి భవిష్యత్తువుంటుంది. తెలుగుచిత్రాల్లో నటిస్తే తక్కువ డబ్బుయిస్తారు. అదీ పూర్తిగా ముట్టదు. ఇక తమిళ చిత్రాల్లోనో, ఎక్కువ మొత్తం మీగాక, వెంటనే చేతికందుతుంది. పరిశ్రమ విషయంలోకూడా యింతే. తెలుగు చిత్రాల కమిక్ ప్రతి తమిళనాడులో బాగా పోతున్నాయి" అని అభిప్రాయం వెలిబుచ్చాడు శివరావు.

ప్రభాతప్రెస్-నెల్లూరు
లితోప్రింటింగు
అన్ని రకముల అచ్చుపనులు అందముగా చేయబడును.

## రెండు పాటలు

అరుద్ర

(ఇవి ఉగాది సంచికకుగా వుద్దేశించబడింది గాని, సకాలంలో చేరనందున అందులో ప్రచురించలేకపోయాము. —సం. జ. రై.)

ఒకటి

ఆకాశవీధిలో ఎన్నితారకలో
అణగారె మనసులో అన్నికోరికలు
జాలిగొలి పొగమంచు కన్నీటిధార
జలజలా కార్చేను మింటిధ్రువతార
—ఆకాశవీధిలో......

చదలేటితీరాన ఎన్నిమేఘాలో
చెలరేగె మనసులో అన్నిభావాలు
తొలిసారిచూపే కడసారిదాయె
వేసారివేసారి ఆశకడతేరె
— ఆకాశవీధిలో......

నీలాలనింగిలో హరివిల్లువిరిసి
ఎన్నివర్ణాలో అన్నిప్రణయాలు!
ఏడాదికొకసారి హరివిల్లువిరిసి
ఆనాడు కులికేను నీమనసుమురిసి!
—ఆకాశవీధిలో......

రెండు

లింపకాయ కొట్టినట్టు
లేచిపడ్డాది 'పే'ప'ద్ద కెరటం!
దానిమీద స్వారిచేస్తూంది
దారితప్పిన పా'ల'తకిరీటం!
మొగలాయీసామ్రాజ్యంలా
పడ్డాదాకెరటం?
మూతిపళ్లు విరిగితే వెంటనేకిరీటం
గువాపింకువాపాపులో కట్టించుకొందిపళ్లు
పళ్లంటే కట్టించుకొందిగాని
హూనవైందిఒళ్లు
సరే ఈకథకేంగాని—
మన్నుడిదగ్గర రోడ్డువార
సంసారంచూశావా?
ఈమధ్యనే ఇక్కడ ఆకలి
శతదినోత్సవం చేసుకొంది.
దాహానికిమట్టుకు
యాభయ్యోరోజు పండుగ.
ఈబాధపడలేక కోటకెదురుగా వీధిలో
ఎత్తున ఎగిరే బావుటాసాక్షిగా
ఎండిపోతున్న చంద్రుడుకాస్తా
మబ్బువాటయ్యాక
గుటుక్కుమంది - ఎవరంటే
వించెప్పను ఒకప్పాటి.
చెంపకాయ కొట్టినట్టు —
చెట్టంతకెరటం విరిగితే
చెత్తాచెదారంతోపాటు
కొట్టుకొచ్చింది శవం
సరే ఈకథకేంగాని—
కెరటంతో కొట్టుకొచ్చినకిరీటం
ఇంపీరియల్ బ్యాంకిలో
పద్దు మొదలెట్టింది
ఇనకమ్‌టాక్సుమటుకూ ఎగ్గొట్టింది.
చాలాఉందిలేకథ— రేపురాత్రిచెప్తా-


శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & ప్లీసు వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 ఫ.
బ్రాంచి: 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరుకును

రక్తవృద్ధికి
పరమౌషధమునకు
నరముల
బ్లడ్-టోన్
దివ్యరసాయనము


రక్తమును
శుభ్రపరచి
బలమును,
ధాతుపుష్టిని
కలిగించును.
8 ఔన్సుల సీసా
రు 3—4—0 లు
మోడర్న్ ఫార్మసీ
బెజవాడ

# క్రొత్తప్రధాని, నూతనవిధానం - రష్యాపోకడ

రష్యాలో విస్తృత విధానం ఎంత తీవ్రంగా వుండేది. పదిహేనుమంది డాక్టర్ల అరెస్టు, విడుదలలు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. యుదనోవ్ అనే నాయకుల వాయిదులను చంపారనే నేరం మోపబడి ప్రపంచానికి తెలిపి తొమ్మిదిమంది అరెస్టు గావింపబడ్డారు. ఇప్పుడు తెలిసిన దానినిబట్టి మరొక ఆరుమందిగూడా అరెస్టు గావింపబడ్డారు. మొదట్లో వీరందరూ తాముచేసిన నేరాలను ఒప్పుకున్నట్లు ప్రకటించబడింది.

కాని రష్యా ప్రధానిగా మెలంకోవ్ రావడంతోటే వారు నిర్దోషులని విడుదల గావించబడ్డారు. వారు దోషులని తేల్చిన వారిపై చర్యజరిపారు. మొదట ఏమిజరిగినా, పదిహేనుమంది అమూల్య ప్రాణాలను రక్షించిన మెలంకోవ్ అభినందనీయుడు.

రష్యాలో ప్రభుత్వానికి గిట్టనివారు ఎంత నిర్దాక్షిణ్యంగా అంతమొందించబడేది తెలుసుకోవటానికి యీ ఒక్క సాదృశ్యం చాలు. రష్యా నిరంకుశత్వంలో ఎన్ని లక్షల అమూల్య ప్రాణాలు ఆహుతిఅయ్యాయో!

క్రొత్త ప్రధాని మెలంకోవ్ రాకతో, రష్యావిధానంలో కొంత మార్పువుండవచ్చునని యిటీవలి సంఘటనలనుబట్టి వూహిస్తున్నారు. మెలంకోవ్ కోరిక ప్రకారంగూడా రద్దుచేసి, సామరస్యానికి తోడ్పడమిర్చగలదనే వార్తలుగూడావచ్చాయి.

రష్యా క్రొత్త అధికారవర్గంతోడు, యితర దేశాలపట్ల రష్యా దృక్పథంలోగూడా మార్పు వస్తే లోకానికి ముక్తి వుంటుంది.

◆◆ ◆◆ ◆◆

## అకాలీల ఆందోళన

పంజాబీ భాషారాష్ట్ర నిర్మాణంకోసం ఒక అకాలీ నాయకుడు ఆ మరణ నిరశనదీక్ష ప్రారంభించబోతున్నాడట. భాషారాష్ట్రసిద్ధాంతాన్ని యింతకాలం కాంగ్రెస్ అగ్రనాయకులు అంగీకరించకుండుటకు యీ అకాలీల ప్రశ్నే కారణం. పంజాబీ రాష్ట్రమంటూ ఏర్పడితే, భాషారాష్ట్ర సిద్ధాంత సత్ఫలితం ఆంధ్రదేశంలో, దుష్ఫలితం పంజాబు రాష్ట్రంలో వుంటుందని రాజకీయజ్ఞులు జోస్యం చెబుతున్నారు.

◆◆ ◆◆ ◆◆

## జిల్లాబోర్డులు

జిల్లాబోర్డులు ఈ జూలై మొదలు, 1954 మార్చి ఆఖరువరకు స్పెషలాఫీసర్ల చేతిలో వుంటాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యీ సవరణ శాసనసభ ఆమోదించింది.

కాని యీ సవరణను ప్రతిఘటించుటలో కమ్యూనిష్టులు ఒక్కసారిగా ప్రజాస్వామ్యవాదులైపోయారు. ఎన్నికలు, అనివార్యకారణాలవల్ల కొంతకాలం వాయిదా వేసినంతనే ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుందట. ఆ విమర్శయినా యితరులు చేసినా సబబుగా వుండేది. ప్రజాస్వామ్యానికి ప్రత్యక్షవిరోధులైన కమ్యూనిష్టులు చేయడంలో దానికుండే బలమేపోయింది!

ఈ జూలైతో జిల్లాబోర్డుల కాలపరిమితి అంతమైపోతుంది. ఆ తర్వాత ఎన్నికలు జరపడంగాని, ఈ బోర్డులనే పొడిగించడంగాని చేయవలసివుండేది. కాని పొడిగింపును శాసనసభ అంగీకరించలేదు. రాష్ట్రం విభజన కానుండడం, కొన్నిజిల్లాల సరిహద్దులు నిర్ణయం కావలసివుండడం, యిదిగాక పంచాయితీ ఎన్నికలలో ఆ శాఖ మునిగివుండడం - యీ అన్ని కారణాలతో వెంటనే ఎన్నికలు జరపడం సాధ్యపడదనిచెప్పడంలో అనుమానించాల్సిన విషయం ఏమీలేదు. అందువల్లనే ప్రభుత్వం 1954 మార్చి ఆఖరువరకు బోర్డులను స్పెషలాఫీసర్లకు అప్పగిస్తున్నది.

### పర్యాలోకనం

★

స్పెషలాఫీసర్ల నియామకానికి అంగీకారంచేసిన ప్రభుత్వం, యీ పాత బోర్డులనే ఆ కొద్దికాలం కొనసాగిస్తే చిక్కులేకుండా పోయివుండేది. కాని పెక్కు జిల్లాబోర్డుల పరిపాలన సక్రమంగా వుండుటలేదనే అసంతృప్తి కొంతకాలంనుంచి వుంటున్నది. వారి పనులలో ప్రభుత్వం జోక్యంకలిగించుకొనేవున్నా, యీ కొద్ది కాల వ్యవధిలో స్పెషలాఫీసర్లుమాత్రం బోర్డు పరిపాలనను చక్కదిద్దగలిగేచేయుంటుందో మాకు అర్థం కావడంలేదు.

◆◆ ◆◆ ◆◆

## భీమావ్యాపారం

భారత భీమాసంస్థల సంఘం 2 వేదికతో శతాబ్దం వైభవంగా జరుపుకొన్నది. భీమావ్యాపారం మనదేశంలో డెబ్బయి సంవత్సరాలక్రితమే వుండినది. కాని 1928 వరకు అది అపటుతరంగా, సమ్మతంగా లేకపోయింది. 1928 లో అది సుసంఘటితంగా రూపొందింది. యీనాడు వృద్ధిస్థితిలో వుంది.

భీమాపద్ధతివల్ల రెండు వుపయోగాలున్నాయి. వ్యక్తి భవిష్యత్తును ఆకాశగంగావించుకోవడంతో పాటు, దేశపునర్నిర్మాణానికి కావలసిన నిధులనివడంలో ప్రభుత్వానికి ఎంతో సహాయకారిగా వుంటుంది.

మన దేశంలో భీమాక్రింద దాదాపు 250 కోట్ల రూపాయలుంది. అందులో సగం ప్రభుత్వం ఋణంగా తీసుకున్నది. అంటే దేశ పురోభివృద్ధి ప్రణాళికల క్రింద ఖర్చు పెట్టుటకు తీసుకొన్నదన్నమాట! ఇదిగాక దాదాపు నలభైకోట్ల రూపాయలు పరిశ్రమలపై వినియోగింపబడి వున్నది. ఈవిధంగా భీమావ్యాపారం బహుముఖ ప్రయోజనకారిగా వుంటుంది.

కాని యితరదేశాల్లోకంటె మనదేశంలో ఎక్కువమంది ప్రజలకు, అందులో గ్రామీణులకు యిది అంత వుపయోగపడడంలేదు. పంటలకు, పశువులకు భీమాపద్ధతి వుంటే, తరచు క్షామాలు, పశునష్టాలు సంభవిస్తున్న మనదేశానికి ఎంతో వుపయోగకారిగా వుండగలదు. ఇది ప్రవేశపెట్టుటకు యీ యిన్సూరెన్సు కంపెనీల సంఘము ప్రయత్నించడ మవసరం.

## ముఖ్యవార్తలు

మద్రాసు ప్రభుత్వం పొగాకుమీద పన్ను వేయాలని తెచ్చినబిల్లు శాసనసభ ఆమోదం పొందింది. పన్ను వివరాలివి: కొలనాదు అమ్మే సిగరెట్ పై పన్నులేదు. అంతపైబడిలోపు అమ్మే వాటిపై నూటికి పదిరూకలు; తొమ్మిదిపైసలలోపు అమ్మేవాటికి నూటికి ఇరవైరూకలు; దీటికిపైన అమ్మేవాటికి నూటికి ముప్పైరూకలు పన్ను విధించబడుతుంది. రూకుఅణాలమొదటి అమ్మబడే అన్నిరకాల మట్టుమీద నూటికి ముప్పై వంతుల పన్ను విధించబడుతుంది.

\+ + +

గత గురువారంరాత్రి సిక్రిందరాబాదులో రాయబారిగావుంటూ అస్తమించిన ఆఫ్ఘాన్ భౌతిక దేహం ఢిల్లీకి తేలింది. 7 వేది రాజ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగినవి.

\+ + +

హైదరాబాద్ స్వంతకరెన్సీ రద్దయి, ఏప్రెల్ 1 తేదీనుండి యిండియన్ కరెన్సీ అమల్లోకి వచ్చింది. ● తరువాత 8 వ పేజీలో


శ్రీ బాలరాజు మహర్షిగారి వరప్రసాదము

★★★

బలంలేని బ్రతుకు—బానిస బ్రతుకే!

స్వప్నస్ఖలనం:— యువకులను నిరాశాపూరితుల్ని చేసి నిరుత్సాహపరిచే వ్యాధిలక్షణాలలో ఇదొకరకం! కొందరు యువకులు తాము వలచిన యువతిని పొందగోరుటకు ఎంతో తాపత్రయపడతారు. ప్రేమ ముదిరి ప్రణయానికి దారితీసే సమయంలో కథ అడ్డం తిరుగుతుంది. అట్టి పరిస్థితులలో యువకులకు రాత్రుళ్లు కలలురావడం, యువతిని పొందినట్టుయుండి స్వప్నములో బిందువు స్ఖలితం కావటం జరుగుతుంది. దీనికికారణం వీర్యపటుత్వం సరాల బిగువులేకపోవుటయే! దీనికి సరియైన మందు యిది, ఒక్కటే.



for VIM, VIGOUR & VITALITY use KING PENICILIN

కింగ్ పెనిసిలిన్

శ్రీ బాలరాజు మహర్షిగారి పర్యవేక్షణక్రింద అశోకా లేబరేటరీసువారు తయారుచేసిన ఔషధరాజం!

21 రోజుల మందు రూ. 4—12—0

ప్యాకింగ్ పోస్టేజిఖర్చులు 1—4—0 అదనం

వి. పి. లో పొందగోరువారు సగం డబ్బు ముందుగా పంపాలి.

వివరాలకు:- అశోకా లేబరేటరీస్

73, ఆచారప్పన్‌వీధి — మద్రాసు-1




73, ACHARAPPAN STREET, MADRAS. 1

CHALAM


Printed and Publishedby N.Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 179 Thipparajuvari St. Nellore.